ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

మల్కాజిగిరి, జనవరి 18: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో అల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణ పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. అల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రణాళికతో శిథిలావస్థకు చేరిన దవాఖానల స్థానంలో కొత్త వాటిని నిర్మించడానికి రూ.1.56 కోట్ల నిధులను విడుదల చేసిందని అన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు మంజూరు కావడంతో 2023 ఏప్రిల్ 5న దవాఖాన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని అన్నారు. గత ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన భవనాలతోపాటు.. ఆ తర్వాత మరి కొన్ని భవనాలను నిర్మించారని అన్నారు. అయితే

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అధికారులతో భవనాల నిర్మాణాలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

- పీహెచ్‌సీ భవనాల నిర్మాణ పనులపై ఆరా
- యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు పైవేటు దవాఖానలకు దీటుగా ఇక్కడ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవసరమైన నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. ప్రస్తుతం ఇక్కడి పీహెచ్‌సీ వైద్య సేవలను వెంకటాపురంలోని కమ్యూనిటీ హాల్‌లో అందిస్తున్నామని అన్నారు. భవనాలు వేగవంతంగా పూర్తి చేయాడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా అధికారులు పరిశీలించాలని అన్నారు. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ వేణుగోపాల్, ఏఈ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే బండారి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కాప్రాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్ ఉన్నారు. -కాప్రా

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 18 : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై గురువారం అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజాప్రతినిధులకు, ముఖ్య అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వానపత్రాలను అందజేయాలని అన్నారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా ప్రగతిపై కరపత్రాలను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్‌డీఓలు రాజేశ్‌కుమార్, శ్యామ్ ప్రకాశ్, ఏవో రామ్మోహన్, జిల్లా అధికారులు, ఉగ్యోగులు తదితరులు పాల్గొన్నారు

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

శామీర్‌పేట, జనవరి 18 : మూడుచింతలపల్లి మండలంలోని మూడుచింతలపల్లి, లింగాపూర్ తండా, తదితర గ్రామాల్లో గురువారం జీపీడీపీ సమావేశాలు నిర్వహించారు. మౌలిక సదుపాయాల కల్పనతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మూడుచింతలపల్లి సర్పంచ్ జాము రవి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో జీపీడీపీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపినాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలో జరిగిన జీపీడీపీ సమావేశంలో పాల్గొన్న ప్రజలు

ఎల్‌ఐజీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

పోచారం మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎల్‌ఐజీ కాలనీ ప్రతినిధులు

ఘట్‌కేసర్, జనవరి 18 : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ ఐజీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ ప్రతినిధులు గురువారం కమిషనర్ వేమన రెడ్డికి, పోచారం ఎస్ఐ నాగార్జున రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. గత కొన్ని రోజులుగా కాలనీలో పరిశుభ్రత లోపించడంతోపాటు పిచ్చిమొక్కలు పెరిగి రాత్రిపూట దోమలు విజృంభిస్తున్నాయని, రోడ్లను సరిగ్గా శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోతున్నదని అన్నారు. డ్రైనేజీ కాలువలు పూర్తిగా ధ్వంసం కావడంతో మురుగునీరు రోడ్లపై పారుతుందని, సరైన వీధి దీపాలు లేక ప్రజలు రాత్రిపూట ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొంత మంది యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు కాలనీలో తిరుగుతూ, దొంగతనాలకు పాల్పడుతున్నారని, రాత్రి సమయంలో మొబైల్ వాహనం కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు జబీన్ సుల్తానా, కార్యదర్శి రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కోశాధికారి అమర్‌నాథ్, సభ్యులు,కాలనీ వాసులు ఉన్నారు.

తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

రంగధామనగర్‌లో నీటి సరఫరాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 18: ప్రజలకు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రంగధామనగర్‌లో నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించి వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ .. నీటి సరఫరాలో సాంకేతిక ఇబ్బందులు వచ్చాయని, దీంతో వాటర్ ప్రెషర్ తగ్గిందని అన్నారు. ప్రస్తుతం వాటర్ ప్రెషర్ తగ్గకుండా నీటిని సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, రాజు, పరమేశ్, అరుణ్, పోచయ్య పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 18: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యం అయ్యాడు. ఈ సం ఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...ఘట్‌కేసర్ పట్టణ పరిధి, బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్న మచ్చ ఉమేశ్(26) ఈ నెల 17న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

సీసీఎంబీలో సైన్స్ పరిశోధనలకు ఓంకార్ గౌడ్ ఎంపిక

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 18 : నగరంలోని సీసీఎంబీలో పరిశోధనలు చేసేందుకుగాను నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ విద్యార్థి మట్ట ఓంకార్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అతనికి అభినందనలు తెలిపింది.

ప్లాట్లు కబ్జా చేయలేదు : మలిపెద్ది

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 18: ప్రతాపసింగారంలో ప్లాట్లు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తమని స్థానిక నేత మలిపెద్ది మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండల పరిధి ప్రతాపసింగారం రెవెన్యూ పరిధి సర్వే నంబర్లు 315, 316, 317 లలోని ప్లాట్లు కబ్జా చేసినట్లు వచ్చిన ఆరోపణల్లో నిజంలేదని అన్నారు. తన స్వంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్నానని, తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొంత మంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన..

చర్లపల్లి, జనవరి 18 : చర్లపల్లి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా పనులను పరిశీలిస్తున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, నర్సింగ్‌రావు, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

మేడ్చల్ రూరల్, జనవరి 18: జాతీయ స్థాయిలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు లభించిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములును గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మల్కాజిగిరి/ఉప్పల్/శామీర్‌పేట, జనవరి18 : జగ్గంగూడలోని తెలంగాణ మైనార్టీ గురుకుల, మేడ్చల్ బాలుర-1 పాఠశాల, నాచా రం చౌరస్తాలోని ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణసౌజన్య కోరారు. ఈ మేర కు గురువారం ఒక ప్రకటన విడుదల చేశా రు. 2024-25వ విద్యా సంవత్సరానికి 5వ తరగతితో పాటు ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు మైనార్టీ, నాన్‌మైనార్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అదేవిధంగా 6, 7, 8వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6 వరకు పాఠశాలతో పాటు www.tmreis telangana.cgg .gov.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. పూర్తి వివరాలకు 7995057969, 9652706230, 733 1170806లకు సంప్రదించాలని కోరారు. అదేవిధంగా మౌలాలిలోని సనత్ నగర్ బాలికలు-1లో 5వ తరగతి, ఇంటర్ (ఎంపీసీ, బైపీసీ) ఫస్ట్ ఇయర్ ప్రవేశాలకు జనవరి 18 నుంచి ఫిబ్రబరి 6వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవి అన్నారు.వివరాలకు 799505 7909, 8099172796లో సంప్రదించాలని ఆయన కోరారు.

'మల్లారెడ్డి' అధ్యాపకుడికి పీహెచ్‌డీ

మేడ్చల్, జనవరి 18 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మల్లారెడ్డి కాలేజీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టా లభించింది. కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న శ్రీనివాసరావు.. అనంతపురం అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ప్రముఖ గణిత అధ్యాపకురాలు మాధవి మార్గనిర్దేశంలో హైపర్ బీఆర్‌కే ఆల్జీబ్రా అంశంపై పరిశోధనచేపట్టి, విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని ఆమోదించిన అనంతపురం జేఎన్‌టీయూ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. శ్రీనివాసరావును గురువారం కళాశాల ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి సన్మానించారు.

పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న శ్రీనివాస్‌రావు

నేడు విద్యుత్ సరఫరా బంద్

నేరేడ్‌మెట్, జనవరి 16: సంతోషిమానగర్ పరిధిలో ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని మల్కాజిగిరి ఏఈ బి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సంతోషిమానగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ పరిధిలోని చంద్రగిరి కాలనీ, సంతోషిమానగర్ కాలనీ, వినాయకనగర్ బ్లాక్ 3, డిమార్టు వెనుకాలన ఉన్న కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఉండదని ఏఈ శ్రీనివాసు తెలిపారు.

నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని జోడిమెట్ల ,నారపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని నారపల్లి ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. నారపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్ల పరిధిలోని చౌదరిగూడ, ఓయూ కాలనీ, వెంకటాద్రి ఫేస్- 1,2, లక్ష్మీనగర్,యాదాద్రి నగర్‌లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. అలాగే.. జోడిమెట్ల ఫీడర్ పరిధిలోని స్వర్ణగిరి కాలనీ, డాక్టర్స్ కాలనీ, మన్సానీ కాలనీ, వైభవ్, అరుంధతి, శేషాద్రి ఎన్‌క్లేవ్, పీజేఎస్ కాలనీ, చౌదరిగూడ పాత గ్రామం, వెంకటసాయి కాలనీ ఫేస్- 1,2, సాయినగర్‌లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

దమ్మాయిగూడ పట్టణంలో

మేడ్చల్ కలెక్టరేట్: దమ్మాయిగూడ పట్టణంలో ఈనెల 19న విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు దమ్మాయిగూడ విద్యుత్ ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దమ్మాయిగూడ, కేవీ బ్యాంక్ కాలనీ, జవహర్‌నగర్ ఫీడర్ల మరమతుల కారణంగా మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదని అన్నారు. దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్, కార్మిక నగర్, సత్యనారాయణ కాలనీ, లక్ష్మీ నగర్, అంజనాద్రి కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, సీఎన్ఆర్, ఎల్ఎస్ఆర్, వీఎన్ఎస్ కాలనీలు, సాయి శ్రీనివాస్, వీఆర్ఆర్, గ్రీన్ పార్కు, దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు, రాజిరెడ్డి నగర్, లక్ష్మీ నగర్, బాల్‌రెడ్డి నగర్, పీఎస్ రావు నగర్, జవహర్‌నగర్, అంబేద్కర్‌నగర్, బీజేఆర్ నగర్, గబ్బిలాల్‌పేట్, చెన్నపురం చౌరస్తా, జవహర్ నగర్ మెయిన్ రోడ్డు, సాయిరామ్ కాలనీ, సాకేత్ కాలనీల్లో కరెంట్ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలో ..

కాప్రా: మౌలాలి సబ్‌స్టేషన్ 11కేవీ జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలో ట్రీకటింగ్, విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జవహర్‌నగర్, ఏపీఐఐసీ కాలనీ, కస్తూరిబానగర్, రాఘవేంద్రనగర్, వసంత్ విహార్ కాలనీ, కృష్ణవేణి నగర్, యూనియన్ బ్యాంక్ వెనుకవైపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏఈ వెంకట్‌రెడ్డి కోరారు.

ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో..

ఉప్పల్ : ఉప్పల్ సబ్‌స్టేషన్, హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని 11 కేవీ గ్రీన్‌హిల్స్ ఫీడర్ పరిధిలో స్ట్రీట్ నం. 8 సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. గ్రీన్ హిల్స్‌కాలనీ, జీజీకాలనీ, వివేకానందనగర్, స్ట్రీట్ నం. 8 ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని హబ్సిగూడ ఏఈఈ రాంరెడ్డి తెలిపారు.

11 కేవీ విజయపురికాలనీ ఫీడర్ పరిధిలో...

ఉప్పల్‌లోని 11 కేవీ విజయపురికాలనీ ఫీడర్ పరిధిలోని విజయపురికాలనీ, సాయిరాంకాలనీ, ఎన్‌జీఆర్ఐ, వెంకటేశ్వరకాలనీలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ మెట్రో ఫీడర్ పరిధిలోని డీఎస్ఎల్ మాల్ ప్రాంతం, ఐడీఏ ప్రాంతంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

11 కేవీ ఆదర్శనగర్ ఫీడర్‌లో...

ఉప్పల్‌లోని 11 కేవీ ఆదర్శనగర్ ఫీడర్ పరిధిలో సాయిరాంనగర్, ఆదర్శనగర్, వెంకటేశ్వరకాలనీ, ఆనంద్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఏఈ నిఖిల్ తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించాలని కోరారు.

పలు ఆలయాల్లో స్వచ్ఛ అభియాన్

నేరేడ్‌మెట్: వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వచ్ఛ అభియాన్‌లో మాజీ ఎంపీ సురేశ్ రెడ్డి

నేరేడ్‌మెట్, జనవరి 18: అయోధ్యలో నిర్మించిన రామ మందిరంలో ఈనెల 22న జరగనున్న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకల ద్వారా 500 ఏండ్ల హిందువుల కల నెరవేరబోతుందని హన్మకొండ మాజీ ఎంపీ, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చాడ సురేశ్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ బృందావన్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వచ్ఛ అభియాన్ పేరిట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆలయ పరిసరాలను ఊడ్చి చెత్తను ఎత్తి వేశారు. కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్, డీఎన్ వెంకటేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

మల్లికార్జున ఆలయంలో శుద్ధి..

రామంతాపూర్: అయోధ్యలో భవ్యరామందిరం ప్రారంభం సందర్భంగా దేశంలోని అన్ని ఆలయాలు, పుణ్యక్షేత్రాలు శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపు మేరకు గురువారం పాత రామంతాపూర్‌లోని మల్లికార్జునస్వామి ఆలయాన్ని శుభ్రం చేశారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ , నాయకులు రాజేశ్వర్, జగదీశ్వర్, నందకిశోర్‌యాదవ్, రేవు నర్సింహ,బాలకృష్ణ, వల్లపు జగన్, కుమారస్వామి, నారాయణదాసు, మహేశ్వర్‌రెడ్డి, తిరుపతయ్య, నగేశ్, ఆనంద్, నర్సింహారావు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో శ్రమదానం

ఘట్‌కేసర్ రూరల్: శ్రీరామ నామస్మరణతో దేశం మారుమోగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం ఘట్‌కేసర్ మండల పరిధి అవుషాపూర్‌లో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా స్థానిక శివాలయంలో ఆయన శ్రమదానం చేసి ఆలయాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మశ్చేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సాయిలు, వెంకటేశ్ గౌడ్, మహేశ్, రవిచారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆలయాల్లో..

మేడ్చల్ రూరల్: అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని స్వచ్ఛ తీర్థ ప్రచారంలో భాగంగా గురువారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గ్రామ దేవతల ఆలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సరస్వతి, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో..

పీర్జాదిగూడ: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఆధ్యాత్మిక కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో కమిషనర్ ఇస్లావత్ నమ్య ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధానగర్ కాలనీ శ్రీ సాయిబాబా ఆలయంలో, పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు

బోడుప్పల్,జనవరి18: పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదని, విధుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించిన వారిపట్ల కఠిన చర్యలుంటాయని బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం 7వ డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్తను రోడ్లకు ఇరువైపులా కాల్చుతున్నారని స్థానికులనుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, చెత్తను ఎప్పటికప్పుడు వాహనాలద్వారా డంపింగ్‌యార్డుకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్,సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ అధ్యాపకులు

ఉప్పల్, జనవరి 18: తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ(గర్ల్స్) అధ్యాపకులు గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈమేరకు మర్యాదపూర్వకంగా కలిసి, కార్యక్రమాల కరపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, ప్రవీణ్ రెడ్డి, సంధ్య,అధ్యాపకులు పాల్గొన్నారు.

రికార్డు అసిస్టెంట్ మృతి

కీసర,జనవరి 18: ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ కీసర ఆర్డీవోలో పనిచేసే రికార్డు అసిస్టెంట్ మృతిచెందారు. వివరాల్లోకివెళ్తే..కీసర మండలం, చీర్యాల్ గ్రామంలో నివాసం ఉండే కోలా నరేశ్ వీఆర్ఏగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన ఆర్డీవో కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా చేరారు. వారం రోజుల నుంచి ఆరోగ్యం బాగా లేకపోవడంతో కుటుంబీకులు నగరంలోని యశోద దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆర్డీవో సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

పథకాలపై అవగాహన

పీర్జాదిగూడ, జనవరి18: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సెట్విన్ కేంద్రం ఆవరణలో గురువారం స్వయం సహాయక సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఆర్పీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మేయర్ వెంకట్‌రెడ్డి హాజరై వీడియో స్క్రీన్, మన సంకల్పం వికసిత్ భారత్ ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ ఇస్లావత్ నమ్య, అధికారులు, ఎస్‌హెచ్‌జీ సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌కు ఘన నివాళి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 18: స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని నాగారం మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు కొండా జంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. నాగారం పట్టణంలోని సత్యనారాయణ కాలనీ రోడ్డు నంబర్-1లో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం, చీరల పంపిణీ

ఉప్పల్: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చిలుకానగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో రక